Literacy for a Billion

Movie: Srimad Virata Parvam
Year: 1979

Song: Adave Hamsagamana
Lyricist: Veturi Sundararama Murthy

ఆడవే హంసగమన
ఆడవే హంసగమన
నటన మాడవే ఇందువదన
మానస లాలస మధురస నటన
మానస లాలస మధురస నటన
నరనారాయణ నవరస ఘటనా.....ఆడవే...
ఆడవే హంసగమన
చరణమందార చలిత మంజీర

మధుపనిస్వనముతో ఆ...
చరణమందార చలిత మంజీర

మధుపనిస్వనముతో
అచ్చరలకైనా...
అచ్చరలకైన మచ్చరముగల్గు
అచ్చ తెలుగు కృతులతో
అభినవాక్కురులతో_
ఆడవే హంసగమన
పారావతాల కలకూజితాల
శృంగార మధురిమలతో
జలద నాదాలు
జలర నాదాలు జతులుగా
జలద నాదాలు జతులుగా
జలదరించు భంగిమలతో
నీ అభినయాన
నీ అభినయాన ఈ అఖిలజగము
ఓలలాడగా ఉయ్యాలలూగగా
ఆడవే హంసగమన
నృత్యము కదలాడు సాహిత్యము
నాట్యము కలుపించు సంగీతము
నృత్యము కదలాడు సాహిత్యము
నాట్యము కలుపించు సంగీతము
అనుభవాన రసవేదమూ..
అననుభూత కలనాదమూ
నృత్యావసానే నటరాజరాజ
నినాదజట్కాం నవ పంచవారం
నటరాజ హస్త డమరుకార్భటి
స్ఫుటత్ వాఙ్మయాక్షర దీపము

ఈ జ్ఞాత గురువు అజ్ఞాత జయుడై
ఆనందమొందగ నినాశీర్వదించగా
ఆడవే..ఆడవే
ఆడవే హంసగమన

Disclaimer: PlanetRead does not own these lyrics and is not using them for any commercial purpose. For over 20 years, PlanetRead has been subtitling Bollywood songs for mass literacy. These lyrics are being offered as part of PlanetRead's literacy development initiative.

PlanetRead is a tax-exempt, not-for-profit: 501(c) (3) in the United States and 80(G) in India.